నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 31 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 31, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12

# మంచి మనిషిని మట్టు బెట్టాలని..



ఎంపీకి ఆపరేషన్ చేసి కొద్దిమేర తొలిగించిన చిన్నపేగు



ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యకు యత్నించిన నిందితుడు గటాని రాజు



తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితిలో ఉన్న ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని దవాఖానకు తరలిస్తున్న దృశ్యం

- మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం
- పక్కా ప్లాన్‌తో దాడికి పాల్పడిన నిందితుడు గటాని రాజు
- ప్రభాకర్‌రెడ్డి కడుపులో బలమైన కత్తిగాట్లు
- హుటాహుటిన గజ్వేల్ దవాఖానకు తరలింపు
- మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ యశోద దవాఖానకు తరలింపు
- ఆపరేషన్ చేసిన వైద్యులు
- పరామర్శించిన ప్రముఖులు

నిపుణ IVలో..

# నేడు దుబ్బాక బంద్

## భగ్గుమన్న గులాబీదండు

**హత్యా రాజకీయాలపై ఆగ్రహం**

మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్న ఘటనపై నిరసనలు

రోడ్లపై బైఠాయించి ఆందోళనలు చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు

సూరంపల్లి ఘటనపై బీఆర్ఎస్ నేతల సీరియస్

మిన్నంటిన ఆందోళనలు, నిరసనలు

చీమకు సైతం హానిచేయని ప్రజానేతకు ఇలా జరగడంపై ఆవేదన చెందిన ప్రజలు

భావోద్వేగానికి గురైన మంత్రి హరీశ్‌రావు

దగ్గరుండి ఆపరేషన్ చేయించిన మంత్రి



దుబ్బాకలో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ చిత్రపటాన్ని దహనం చేసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

గులాబీ దండు భగ్గుమన్నది. హత్యారాజకీయాలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై నిందితుడు గుటాని రాజు దాడి చేశాడు. దీంతో జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్లపై బైఠాయించారు. పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు చేపట్టారు. ప్రజాప్రతినిధులు దాడిని ముక్తకంఠంతో ఖండించారు. మృదుస్వభావి..నిత్యం ప్రజల మధ్యలో ఉండే వ్యక్తి.. మంచి మనస్సున్న ఎంపీ కొత్తపై దాడిచేయడం గర్హనీయమన్నారు. చీమకు కూడా హానితలపెట్టని ఇలాంటి ప్రజానేతపై దాడి జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ఆర్థిక,వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఎంపీ ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. సిద్దిపేట సీపీ శ్వేత పరిస్థితిని సమీక్షించారు. మంగళ వారం దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ ఘటనపై ప్రజలంతా ఆవేదన వ్యక్తం చేశారు.

- సిద్దిపేట(నమస్తే తెలంగాణ)/దుబ్బాక/గజ్వేల్, అక్టోబర్ 30

# కర్ణాటక గోస మనకొద్దు

**నాటికి.. నేటికి నారాయణఖేడ్‌లో జమీన్ ఆస్మాన్ ఫరక్**

-లోపలి పేజీల్లో..

- బీఆర్ఎస్ హయాంలో అన్నిరంగాల్లో అభివృద్ధి
- ఎన్నికల్లో ఆగం కాకండి..అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను గెలిపించండి
- నారాయణఖేడ్ హీరో భూపాల్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలి
- ప్రభుత్వం రాగానే స్వయంగా వచ్చి బసవేశ్వర లిఫ్టు ప్రారంభిస్తా..
- నల్లవాగు లిఫ్టు ఇరిగేషన్ మంజూరు చేసే బాధ్యత నాదే
- బీసీ గురుకుల పాఠశాలలు, ఇతర విద్యాసంస్థలు మంజూరు చేస్తా
- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం బాధించింది
- నారాయణఖేడ్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

మన పక్కనే ఉన్న కర్ణాటక ప్రజలు కరెంట్, సాగు,తాగునీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ వస్తే అలాంటి గోసే మనకు వస్తుందని సీఎం కేసీఆర్ అన్నారు. నారాయణఖేడ్‌లో సోమవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ పాలనలో ఉన్న నారాయణఖేడ్‌కు.. బీఆర్ఎస్ పాలనలో ఉన్న నేటి నారాయణఖేడ్‌కు జమీన్ ఆస్మాన్ ఫరక్ ఉన్నదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఈ ప్రాంతం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో ఓటర్లు ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే నల్లవాగుపై ఎత్తిపోతలు, బసవేశ్వర ఎత్తిపోతలను స్వయంగా వచ్చి ప్రారంభిస్తానని చెప్పారు. నారాయణఖేడ్ హీరో భూపాల్‌రెడ్డి అని, ఆయన హయాంలో ఈ ప్రాంతం దశ మారిందన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం తనను కలిచివేసిందని సీఎం పేర్కొన్నారు. అంచనాలకు మించి జనం తరలిరావడంతో 'ప్రజా ఆశీర్వాద' సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.

- సిద్దిపేట(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ సంగారెడ్డి/నారాయణఖేడ్,అక్టోబర్ 30

## గులాబీ జాతర

**గులాబీమయమైన నారాయణఖేడ్**



నారాయణఖేడ్ సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి భూపాల్‌రెడ్డి



నారాయణఖేడ్ సభకు వచ్చిన అశేష జనం